కొమురం భీమ్
Komurambheem Telugu Daily




## సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాత)

ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ పరిశీలిస్తామని తెలిపారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించ బోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశర చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

## ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

(మొదటి పేజీ తరువాత)

కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా.. పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.



## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

**గోదావరిఖని, జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్):** బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినవారికి జరిమానా విధించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 56 వ డివిజన్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల్లో పూడిక తీస్తున్న క్రమంలో ఎక్కువగా ఇంట్లో నుండి వెలువడుతున్న చెత్త కనిపిస్తున్నాదని అన్నారు.పరుపులు, టైర్లు ఇతర వస్తువులు పడవేస్తుండడంతో అడ్డుపడి నీరు సాఫీగా ప్రవహించకుండా నిలిచిపోతున్నదని అన్నారు.తద్వారా ఇళ్లలోకి వరద నీరు వస్తున్నదని అన్నారు.వరద ముప్పు నివారించడానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి డ్రెయిన్లు నిర్మిస్తున్నా ఇంట్లో నుండి వెలువడుతున్న చెత్త అడ్డుపడి ప్రయోజనం లేకుండా పోతున్నదని అన్నారు. మెప్మా ఆర్ పి లు, స్వశక్తి మహిళలు చెత్త బయట పడవేయకుండా ఇంటింటా అవగాహన కల్పించాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపటీ తిలక్ నగర్ లో ప్రవహిస్తున్న మేజర్ నాలాలో పూడిక తొలగించారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు ,నగర పాలక సంస్థ టి పి ఎస్ నవీన్, సూపర్ వైజర్ సంపత్ , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

- ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్వాడీల్లోనే కొనసాగించాలని సీఐటీయూ డిమాండ్



**చర్ల, జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్) :** ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే అమలు చేసి ఐసీడీఎస్‌ను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) చర్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సీడీపీఓ, ఎమ్మార్వో, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి మాట్లాడుతూ, ఐసీడీఎస్‌ను బలహీనపరిచే విధంగా ప్రీ-ప్రైమరీ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రీ-ప్రైమరీ విద్యను కొనసాగించాలని, కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, ఎన్నికల హామీ మేరకు రూ.18 వేల వేతనం అమలు చేయాలని, గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి రిటైర్మెంట్ ప్రయోజనాలు అందించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్ల పరిశుభ్రతకు శ్రీకారం చుట్టిన పంచాయతీ సెక్రెటరీ

- పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పంచాయతీ సెక్రటరీ బానోత్ రాంబాబు
- పంచాయతీ ని పరిశుభ్రం గా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత సెక్రటరీ బానోత్ రాంబాబు



**చర్ల జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్) :** చర్ల గ్రామ పంచాయతీ సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బానోత్ రాంబాబు గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చర్యలు ప్రారంభించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో బాధ్యతలు చేపట్టిన వెంటనే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించిన ఆయన, పూడికతో నిండిపోయిన డ్రైన్లను శుభ్రం చేయించే పనులను వేగవంతం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అలాగే గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పలు సూచనలు చేసిన బానోత్ రాంబాబు, ప్రతి ఇంటి నుంచి వచ్చే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ప్రతిరోజూ వచ్చే చెత్త బండిలో వేయాలని కోరారు. రోడ్లపై, డ్రైన్లలో చెత్త వేయకుండా గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలోని వ్యాపారులు, షాపు యజమానులు తమ వ్యాపార సంస్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను రోడ్లపై పడేయకుండా ప్రత్యేక చెత్త బాక్సుల్లో సేకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. పరిశుభ్రమైన గ్రామం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ప్రజల సహకారంతో చర్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని, గ్రామ సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటామని తెలిపారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి చర్ల గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని పంచాయతీ సెక్రటరీ బానోత్ రాంబాబు పేర్కొన్నారు.


## ప్రజాస్వామ్య తెలంగాణకై మరో పోరాటం నిర్మించాలి

- అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ డిమాండ్
- వ్యవసాయాన్ని సంక్షోభంలో కి నేడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




**గుండాల, జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్):** ఇల్లందు ఎక్స్ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య భద్రాది జిల్లా అధ్యక్షులు బుర్ర ఎంకన్న డిమాండ్. గుండాల మండల కేంద్రంలో ఈరోజు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో గుండాల గ్రామపంచాయతీ నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా పోవడం జరిగింది ఈ సందర్భంగా గుండాల మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసి. తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి పూనెం లక్ష్మయ్య. అధ్యక్షతన నిర్వహించగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జిల్లా అధ్యక్షులు బుర్ర ఎంకన్న ఈసం శంకరన్నలు మాట్లాడుతూ.ఈ వానకాలం సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన ఎరువులు ఉచితంగా ఇవ్వాలని వ్యవసాయ పరికరాలు సబ్సిడీల ద్వారా అందజేయాలని. ఈ దేశంలో రైతే రాజు అన్న పాలకవర్గాలు ఇవాళ రైతుని దివాళి తీసే పరిస్థితికి నెట్టబడ్డది యుద్ధం పేరుతో రైతంగానే సంక్షోభంలోకి నెట్టేసి, నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం భారతదేశ ఆర్థిక వ్యవస్థ నాల్గవ అతిపెద్ద వ్యవస్థ అని మోడీ పాలన గొప్పలు చెప్పుకుంటుంది. అలాంటప్పుడు పెట్రోల్ డీజిల్ సి ఎన్ జి ధరలను దాదాపు ప్రతిరోజు ఎందుకు. పెంచుతూఉన్న ది. అలాగే నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల మరియు గ్రామీణ సంపన్న వర్గాల అనుకూల విధానాలన్నిటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని. స్వామినాథన కమిషన్ సిఫారసులు ప్రకారం మన రైతాంగానికి తమ పంటలకు కనీస మద్దతు ధర,(మీస్రా) లభించడం లేదు. వ్యవసాయ ఉత్పత్తుల (ఇన్పూట్స్) ధరలు నిరంతరం పెరుగుతున్నాయి గ్రామీణ ప్రజలు భూమిలేని వారికి భూమి ఇవ్వాలి ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలి ఉద్యోగం లేని వారికి ఉద్యోగం ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తులు గిట్టుబాటు ధరలు చిన్న సన్న కారు మరియు మధ్యతరగతి రైతాంగానికి పూర్తి రుణమాఫీ చేయాలని కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలని రైతాంగం పంటలకు స్వామినాథ్ కమిషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధరలు ఇవ్వాలని మోడీ పాలన ఇండో వాణిజ్య ఒప్పందం దొర మరియు మన వ్యవసాయాన్ని విదేశీ స్వదేశీ కార్పొరేట్లకు దారులు తెరవడం ద్వారా దేశ ప్రయోజనాలకను రైతు ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధానాలను వెంటనే నిలిపివేయాలని. డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మండల నాయకులు ఈసం సింగన్న. ఎట్టి రాంబాబు. ఊకే బాబు. తెల్లం రాజు జబ్బ సారయ్య. కల్తి పాపన్న. గొజ్జల వెంకటేశ్వర్లు. గట్టి రమేష్. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు మండల కార్యదర్శి కొమరం శాంతయ్య. కోడూరి జగన్. పూనెం మంగయ్య. వుకే శ్రావణ్. కల్తీ సుదర్శన్ కుంజ నరేష్. గడ్డి సురేష్ మోకాల పోతయ్య. వజ ధర్మరాజు. కుంజ కృష్ణ. గుంజ బుచ్చయ్య. ఈసం విజయ. వుకే సారక్క ఈ కార్యక్రమంలో రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బండారి సాంబయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




**హైదరాబాద్, జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్):** హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో సర్జరీ అయ్యి చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బండారి సునీతా భర్త బండారి సాంబయ్య ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సాంబయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సహాయానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.



## ఘనంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలు

**చర్ల, జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్) :** మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలను చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పోరిక బలరాం నాయక్ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అలాగే ఆయురారోగ్యాలతో నిండి ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంపీ పోరిక బలరాం నాయక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## నిరుద్యోగ యువతకు వరం

- జూన్ 8న ఉచిత ఆన్‌లైన్ విద్యా వేదిక ప్రారంభం
- చర్ల బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు

**చర్ల, జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్):** నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే లక్ష్యంతో కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో, చక్రవర్తి ఈ-క్లాస్‌రూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన "రాకేష్ రెడ్డి ఆన్‌లైన్ విద్యా వేదిక" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ విద్యా వేదిక ఒక గొప్ప అవకాశమని తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన పాఠ్యాంశాలు, అధ్యయన సామగ్రి, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ నెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్, రైటర్ బస్తీలో నిర్వహించనున్న అవగాహన సదస్సు మరియు విద్యా వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సాధన దిశగా ముందుకు సాగాలనుకునే ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ వేదిక ద్వారా అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయి, కారం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు సురభి శ్రీధర్‌కు అవార్డు

**తిరుపతి, జూన్ 6 (కొమురం భీమ్ న్యూస్):** గత 15 సంవత్సరాలకు పత్రిక రంగంలో రాణిస్తూ... తనదైన శైలిలో వార్తలు రాస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న సురభి శ్రీధర్‌కు ఉత్తమ జర్నలిస్టు అవార్డు లభించింది. ఈ మేరకు శుక్రవారం జ్యోతి జాతీయ దినపత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్ ఉత్తమ పాత్రికేయుడుగా నామినేట్ జరిగింది. ఈ అవార్డును జాతీయ తెలుగు సరస్వత పరిషత్ వారు శ్రీకాళహస్తిలోని గంగా సదాన్ లో ఈ అవార్డును అందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాలు సలహాదారులు మహమ్మద్ అహ్మద్ షరీఫ్, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొంటె సాయి, జ్యోతి పత్రిక ఎడిటర్ శ్రీనివాస్, కేశి రాజు రాంప్రసాద్ తో పాటు ఆలయ వేద పండితుల చేతుల మీదుగా అందజేశారు. తనను బెస్ట్ అవార్డు కు నామినేట్ చేసిన ఎడిటర్ శ్రీనివాస్ కు, కేశి రాజు, రాంప్రసాద్ లకు శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

